# తరాలు అంతరాలు

క. రుక్మిణీదేవి



ఆఫీసునుంచి వచ్చి, ఆ రోజు టపా కోసం గది లోకి వెళ్ళాను. డ్రాయరు మీద ఒక కవరు మాత్రమే కనిపించింది. అడ్రసు చూస్తేనే ఎక్కడ నుంచి వచ్చిందో తెలుస్తున్నది. ఇందిర లోపలవున్నదేమో నేనురావడం చూడలేదు గబగబ కవరుచింపాను విశేషాలేం లేవు. "బామ్మ ఈవేళ హైదరాబాదు రావాలని ప్రయాణం పెట్టుకున్నది. కాని మంచి రోజు కాదని రేపు ప్రొద్దున్న బయలుదేరి వస్తున్నది. కాబట్టి నీవు నాంపల్లి స్టేషనుకు వచ్చి బామ్మను దింపుకోవలసింది." అంటూ నాన్న రాశారు. ఆ కవరు చేత్తో పట్టుకుని, ఒక్క అంగలో వంటింట్లోకి వెళ్ళాను. ఇందిర స్టౌ దగ్గర కూచుని ఏదో టిఫిన్ చేస్తోంది.

"ఇందూ! ఇదుగో ఉత్తరం. చూశావా?" అన్నాను "అది కవరు. మీ అడ్రసుతో నే ఉందిగా నేనెట్లా చూస్తాను. ఎక్కడనుంచే మిటి?" అన్నది వంచిన తల ఎత్తకుండానే ఇందిర.

"నిడుద్రోలునుంచి నాన్నరాశారు. మా బామ్మ ఇక్కడకు వస్తున్నది. రేపు పొద్దున బయలుదేరి సాయంత్రానికల్లా ఇక్కడ దిగుతుంది." అన్నాను సంతోషంగా.

ఒక్కసారి తలఎత్తి నా వంకచూసి, "అలాగా" అని మళ్ళీ తన పనిలో నిమగ్న మయింది ఇందిర. త్వరగా ఆ కాఫీ, టిఫిను పట్రా. అయిదు నిముషాల్లో తయారవ్వు సినిమాకెళ్దాం," అన్నాను. "బావుంది మీ వరస. ఆరు కావస్తున్నది. అన్నంపొయ్యిమీద పెట్టలేదు..."

"అబ్బబ్బ ఎప్పుడూ అన్నమే! సినిమానుంచి వచ్చేప్పుడు అలా హోటల్లో భోంచేసి వద్దాం." అనేసరికి లేడిపిల్లలా దొడ్లోకి గెంతింది. నేను త్వరగా కాఫీ తీసుకుని, అలా సెంటర్లోకి వెళ్ళి రిక్షా పిల్చుకు వచ్చాను. అప్పటికే ఇందిర రెడీ అయింది. ఇందు నిజంగా అందమైందే! నేను వేసుకునే ప్రశ్నకు ఇందిర కనపడ్డప్పుడల్లా సమాధానం దొరుకుతూనే ఉంది.

సినిమా చూస్తున్నా నాన్నమాటేగాని, నిడుద్రోలు, అమ్మ, నాన్న, బామ్మ ఆ వాతావరణంలో లీనమయ్యాను. నామీద అమ్మా, నాన్నల కన్నా ఎక్కువ అధికారం వున్నట్టు ఫీలయ్యేది బామ్మ. ఆ అధికారంలో అధికభాగం ప్రేమ చేతనే అనేది నేనెప్పుడో గమనించాను

"డైరక్షన్ చాలా బావుంది. ఆ డైలాగు గొప్పగా వుందికదూ!" అన్నది ఇందు.

"ఆ... ఆ... చాలా బాగుంటుంది. అందుకేగా ఈ సినిమాకు తీసుకువచ్చాను." అన్నాను.

"ఆ కబుర్లేవో ఇంటిదగ్గరే చెప్పుకో కూడదూ" పక్కవాళ్ళు విసుక్కున్నారు.

హాల్ కి వెళ్ళేవరకి పెద్దగా ఆకలి అనిపించలేదు. ఇందిర, నేనుకూడా టిఫిన్ తీసుకుని బయటకు వచ్చేశాము. దోవలో ఆమె చిన్ననాటి మాటలూ నా చిన్ననాటి ముచ్చట్లు వెలికితీశాం.

మర్నాడు ప్రొద్దున్నే రాజువచ్చి ఇల్లంతా సర్దుకుంటే "ఒరేయ్ రాజూ ఈ వేళ అమ్మగారి పనికాదు నువ్వు చెయ్యాలసింది. బజారువెళ్ళి దేముడి విగ్రహాల దగ్గర్నుంచి పూజా సామాను సరుకు అన్నీ కొని పట్టుకురా! సాయంత్రం స్టేషనుకి వెళ్ళాలి పెందరాళే వచ్చెయ్యి" అన్నాను

ఆ పూటంతా బామ్మను గురించిన ఆలోచనల్తో సాయంకాలం యింటికి రాకుండా అటునుంచి అటే స్టేషనుకి వెళ్ళాను. రాజు మాత్రం ఇంటికి వెళ్ళి ప్యాంటు, షర్టువిప్పి, నిక్కరు పొట్టిచేతుల చొక్కా వేసుకుని వచ్చాడు. వాడి వాలకంచూసి నాకు నవ్వొచ్చింది. అయిదు నిమిషాలకల్లా పూరీ-హైదరాబాదు ప్యాసింజరు ప్లాటుఫారం మీద ఆగింది. నాకు ఎదురుగావున్న కంపార్టుమెంటులోనే బామ్మ కనుపించింది.

కంపార్టుమెంటు దగ్గరకు వెళ్ళి, దిగు బామ్మా! సామాను రాజు దింపుతాళ్ళే, అన్నాను.

"ఆఁ పెద్ద సామానేమున్నది. ఇదిగో ఈ గోంగూర పచ్చడి మూట నువ్వు తీసుకో వాడెవడో పిలు ఈ ట్రంకు తీసుకుంటాడు" అని ఆవకాయ జాడీతోసహా కిందకు దిగింది బామ్మ. తాటాకు బుట్టలో పెట్టిన పళ్ళ గోంగూర పచ్చడి వాసన నా నాసికలో జొరబడుతున్నా, ఆ పాతచీర మూట చేత్తోపట్టుకుని ఆఫీసరు హోదాలో జవాను ప్రక్కన నడవడం నాకు చిన్నతనం వేసింది. అక్కడికో రెండుసార్లు మొయ్యలేనట్లు నటించి రాజును పిలుస్తుంటే.


"అదేమిట్రా సుబ్బా! మరీ చోద్యం పోతున్నావు. నేను అత్తయ్య దగ్గరకు వెళుతుంటే ఎంతెంత ఆవకాయజాడీలు తెచ్చి రైల్లో పెట్టేవాడివి" అన్నది మందలింపుగా.

"ఇక లాభంలేదు, చచ్చినట్లు ఈ మూట మొయ్యవలసిందే! లేకపోతే పూర్వపు సంగతులన్నీ ఏకరువుపెట్టి ఈ జవాను దగ్గర నా పరువు తీసేస్తుంది అనుకొని గబగబ రెండడుగులు వేశాను.

"అహా ఆఫీసరు కదూ ముందు వెళ్ళిపోతున్నాడు" స్వగతం చెప్పుకున్నది బామ్మ. సూటు వేసుకుని. ఈ మూటముల్లె పట్టుకుని వెళ్తుంటే ఏ ఆఫీసు క్లర్కు కనబడకూడదో అని బిక్క చచ్చిపోయాను.

రిక్షాదిగి లోపలకు వస్తుంటే ఇందిర నన్ను చూసి సన్నగా నవ్వింది.

బామ్మరాకతో నేనూ, ఇందిరా ఇంట్లో ఫ్రీగా మసలలేకపోతున్నాం. ఏమంటే వున్నవి రెండు గదులు. వంటగది బామ్మ ఆధీనంలోకి వెళ్ళింది పోతే ఒక్కగది అందులోనే మా కాఫీలు, పరే



ఎప్పటిలా బెడ్‌రూం క్రింద. డ్రాయింగ్ రూం క్రింద. డ్రెస్సింగ్ రూం క్రింద. అవసరాన్ని బట్టి గదిపేరు మార్చుకుంటూ కాలం వెళ్ళబుచ్చుకోవలసిందే ఇలాంటి నగరాల్లో.

తెల్లవారుఝామున పాలవాడి కేకతో మెళకువ వచ్చి "ఇందిరా! లే పాలవాడు పిలుస్తున్నాడు" అన్నాడు. అలవాటు ప్రకారం మరో వైపుకు తిరిగి పడుకుంటూ "గిన్నె స్టౌ దగ్గరే వుంది పోయించుకుందురూ!" అన్నది బద్ధకంగా.

"ష్...బామ్మ లేచి మేలుకొలుపులు పాడుకుంటున్నది. ఏమనుకుంటుంది చెప్పు" అన్నాను బతిమాలాడుతున్నట్లు.

కానీ ఇందిర లేవకపోయేసరికి నేనే మెల్లగా వంటింట్లోకి వెళ్ళాను.

గిన్నె తెస్తుంటే "ఇందిరమ్మ లేవలేదురా!" అన్నది బామ్మ.

"పాపం మెళకువ వచ్చినట్లు లేదు..." "ఏదో గొణిగాను. సంగతి గ్రహించినట్లుంది. "నేనున్నన్నాళ్ళు నేనే పోయించుకుంటాలే. రేపటినుంచి ఇంత చీకట్లో నువ్వు లేవకు" అన్నది. భోజనం ముగించి ఆఫీసుకు వెళ్తూ అలవాటు ప్రకారం "ఇందూ...టా టా" అంటే అర్థంకాని బామ్మ "ఇందిరమ్మా సుబ్బు మందు అంటాడేమిటి" అన్నది.

ఇందిరకు నవ్వు ఆగలేదు. నేనూ ఆమెతో శృతి కలిపాను.

చిన్నప్పుడు. విధుమూలవున్న ఇంట్లో పుట్టానేమో అందులో బామ్మకూడా వున్నదేమో, కొన్ని పద్ధతులకు అలవాటుపడ్డాను. ఇహనే బతుకుతానో చతకనో అంటూ ఎనిమిది సంవత్సరాలకే ఉపనయనం చేయించింది నాకు బామ్మ. అప్పటి నుంచీ రోజూ ప్రొద్దున్నే నిద్దర్లేచి, స్నానం, సంధ్యా వందనం అలవాటు చేసింది. యస్.యస్.యల్.సి ప్యాసైన నన్ను ట్రైనింగులో చేరమన్నారు నాన్న. అప్పుడు బామ్మ కల్పించుకుని, "పిచ్చిమళ్లే ఈ కుర్ర నాగన్న ఏం పాఠాలు చెప్పగలడు. ఏ బి.ఎ దాకానో చెప్పిస్తే..." అనేసరికి నాన్న కాదనలేకపోయారు. ఆ రోజు బామ్మ నా కంటికి మానవాతీత వ్యక్తిలా కనిపించింది. నాలుగేళ్ళ కాలేజీ జీవితం ఇట్టే గడిచిపోయింది. నాకు ఎం. ఎ చదవాలని ఉత్సాహంగా వుంది. అప్పుడుకూడా బామ్మ అడ్డం అడ్డుపడకపోతే, నా ఎం. ఎ. డిగ్రీ మరెవరి చేతుల్లోకో పోయేది.

ఇందిరను పెళ్ళి చేసుకుంటానన్నప్పుడు మాత్రం సుతరామూ ఇష్టపళ్ళేదు బామ్మ. అంత చదువు చదివినపిల్ల నీకు అన్నం పెడుతుందిట్రా అనీ. అయినా ఆ రెండు జడ లేమిటి, కోకల్లా వేలాడుతూ, అనీ ఎన్నోరకాల వంకలు పెట్టింది. ఒకవిధంగా మాది ప్రేమ వివాహమే అయినా, పెద్దల ఇష్టప్రకారం జరిగిందే. ఇందిర తీసుకు వచ్చిన పదివేల రూపాయల కట్నంలో వంకలన్నీ కొట్టుకుపోయాయి "ఏదో ఇద్దరూ చల్లగా వుండాలిగాని కులమింటి కోతి ఎవరైతే నేం." అనేది ధోరణి మారుస్తూ. ఇంతకీ చెప్పవచ్చే దేమంటే ఆమెకు నామీదవున్న ప్రేమచేతనే ఈ డెబ్బయ్యో పళ్ళో ఇంతదూరం వచ్చింది, నా దగ్గరకు.

నాకు శలవు వచ్చిన రెండు మూడుసార్లు బామ్మను తీసుకొని, శంకర మఠానికి, వెంకటేశ్వర స్వామి దేవాలయానికి తీసుకువెళ్ళాను. వెళ్ళేటప్పుడూ వచ్చేటప్పుడూ, అందంగా అలంకరించుకుని, వయ్యారంగా నడిచి వెళ్తున్న అమ్మాయిల్నీ, ట్యూబులైట్ల కాంతిలో ధగధగా మెరుస్తున్న షాపుల్నీ, చీమలబారుల్లా వెళుతున్న కార్లనీ చూసి, "చాలా అందమైన పట్నంరా సుబ్బూ" అనేది.

ఇంకా అందమైనవి ఎన్నో వున్నాయి బామ్మా!" అని ఆమెకు తెలియని విషయాలు చెపుతుంటే ఆసక్తిగా వింటూ. "ఏమో మాకాలా పెటానా అనేది. రాత్రి భోజనాలదగ్గర ఏవో కబుర్లు చెప్పుకుంటూ "ఇందూ! బామ్మ రావడంతో నీకు మంచి కాలక్షేపం కదూ!" అన్నాను.

"అబ్బబ్బ. ఎంత బోరండీ!" అన్నది ఇందిర. "అదేమిటీ! నేను బోరా! మా అమ్మా,

# తరాలు - అంతరాలు

నాన్న ఎంత మనుషులని. నన్ను పిట్టలా వుంటా వని ఎగతాళి చేసేవారు" అన్నది బామ్మ.

ఏమిటో గొడవ ఎవరిమాట వాళ్ళది. ఎవరి బాధ వాళ్ళది.

ఓ రోజు సినిమా కెళ్దామని బయలుదేరితే. "అబ్బ నేనురాను. మీ బామ్మగార్ని తీసుకుని మీరు వెళ్ళిరండి" అన్నది ఇందు.

నాకు కొంచెం బాధ అనిపించింది. బామ్మతో సినిమాకు రావడానికి ఇందిర సిగ్గుపడ్డం. సరే బామ్మ. నేనే వెళ్ళాం సీతారామకల్యాణం సినిమాకు. ఆ రాత్రి బామ్మ భోజనం చెయ్యలేదు. నిద్రపోతున్న ఇందిర్ని లేపి. "అన్నంవడ్డించు" అన్నాను. నిద్రకంగాలేచిన ఇందిర, "అబ్బబ్బ మధ్యాహ్నం కాసేపు పడుకోనివ్వదు ఆమె! ఎక్కడెక్కడివో బ్రతికున్న మనుష్యుల్ని గురించీ బ్రతకని మనుష్యులగురించీ, పుట్టని బిడ్డల గురించీ ఏమిటో చెప్తుంటుంది." అన్నది విసుగ్గా.

నాకేదో చెప్పక చెబుతున్నట్లు అనిపించింది. మొన్నీ మధ్య నలుగురం స్నేహితులం కలిసి పిక్నిక్ వెళ్దామంటే "నేనురాను" అన్నది. ఈ వేళ సినిమాకు అంతే అంటే నేను ఇంట్లో లేనప్పుడు ఏదైనా భాగోతం జరుగుతున్నదేమో! బామ్మ అలాంటి మనిషికాదు. మరి ఇందిరలో ఈ మార్పేమిటి. ఎంతో సరదాగా నాకంటే ముందు అన్నింటికీ తయారయ్యే ఇందు... అర్థంలేని ఆలోచన. అయినా బామ్మను రేపు పంపే ఏర్పాటు చేసేసరి. వచ్చిరెండు వారాలైనా ప్రయాణం మాటతలపెట్టలేదు ఆమె, నాకు ఏమీ పాలుపోలేదు ఇలాంటివే ముందు నుయ్యి వెనుక గొయ్యి అంటే.

మర్నాడు ఆఫీసునుంచి వస్తూనే. "బామ్మా నాన్నకు వంట్లోబాగుండలేదట జబ్బుచేసి కొంచెం కొంచెం వళ్ళు వెచ్చపడ్డదిట. మధ్యమధ్య అమ్మ వెళ్ళి చాలా రోజులైంది, ఎప్పుడు వస్తుందో అంటూ కలవరింతలుట. అన్నాను.

అయ్యో! ఎన్నేళ్ళు వచ్చినా వాడికి ఈ దిగులు తగదు. ఒరే సుబ్బా ఇప్పుడు బండేమైనా వుందిట్రా. అమ్మాయి ఇందిరమ్మా! ఆ దండెంమీద మడిబట్టయిలా పడేయ్" అన్నది కంగారుగా.

"అంత తొందరెందుకు బామ్మా! ఇంకో రెండురోజుల్లో వెళుదువుగాని" అన్నాను మర్యాదకి.

"వాళ్ళేరా బిడ నా కోసం దిగులుపడి జ్వరం వస్తే ఇంకా వెళ్ళక వుంటానా? ఒరేయ్ రాజా రిక్షా అన్నది. నేను స్టేషనుదాకా వస్తాను. అంటూ బయలుదేరబోయాను.

"నువ్వెందుకురా! రాజులేడూ నేరై లెక్కిన సంగతి వాడు చెబుతాళ్ళే. అమ్మాయి ఇందిరమ్మా జాగ్రత్త మీ మామగారి ఆరోగ్యం. నేను ఉత్తరం రాస్తాలే. కంగారు పడకండి, అంటూనే రిక్షాఎక్కేసింది బామ్మ.

"ఇదుగో ఇందూ... మొన్న బామ్మతో సినిమాకు రాలేదు నువ్వురాకపోతే నాకువెళ్ళినట్లనిపించలేదు. త్వరగా తెములు అలా వెళ్దాం" అన్నాను హుషారుగా.

"అబ్బే...అది కాదండీ..."

"ఏది కాదు-నాకన్నీ తెలుసులే ఊ త్వరగా"

"అయిష్టంగానే బయల్దేరింది" ఇందిర.

మూడోరోజు ఆఫీసునుంచి వచ్చి టపాకోసం గదిలోకి వెళ్ళాను. ఒక్క కవరు మాత్రమే వుంది. అడ్రసు చూసేనే తెలుస్తుంది. ఎక్కడ నుంచి ఎవరు రాసిందీ తీసి చదివాను ఆశ్చర్యం సుబ్బా!

నేను క్షేమంగానే ఇల్లు చేరాను. నేను ఇంటికి వచ్చేటప్పటికి మీ నాన్న పకోడీలు ఫలహారం చేస్తున్నాడు. అహ...నువ్వలా చెప్పినందుకు నేనేమీ అనుకోనే. నువ్వుకూడా మరో ఆరు నెలలకి తండ్రివి అవుతున్నావు. ఆ తరువాత ఎంత ఒక్క ఇరవై ఏళ్ళు. అప్పుడు మీరు కూడా చాలాగే..." బామ్మ.

"ఇందూ! ఏమిటిది, బామ్మరాసింది నిజమేనా ఇందుచెప్పు. త్వరగా. నీ నోటితో వింటాను."

"బామ్మగారన్నట్లు ఇందుకాదు. మందు కావాలి ముందు బజారువెళ్ళి ఈ టాబ్లెట్స్ పట్టండి. ప్రొద్దుటి నుంచి ఒకటే వాంతులు" గబగబ దొడ్లోకి వెళ్ళింది ఇందిర. మందు కోసం బయటకు నడిచాను నేను.

మీరు మెచ్చిన
రీటా
సరికొత్త ప్యాకింగ్ లో
వస్తున్నది




ఒకరి శిరోజ సౌందర్యంచూచి మరొకరు ఇక ఎంతమాత్రం అసూయపడవలసిన అవసరం లేదు. రీటా వాడి మీ కురుల సౌభాగ్యాన్ని వృద్ధిచేసుకోండి.

మీ శిరోజాలు ఏపుగా, ఒత్తుగా పెరిగి నిగనిగలాడుతూ మెత్తగా వుండవలెనంటే ఇంతకుమించి చేయవలసిందేమీ లేదు.

రీటా ప్రతిచోటా దొరకును

రీటా కేశ సంపదకు